
PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 250 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 06 సెప్టెంబర్ 2025

నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలి





పిట్ట వారి వీధిలో లడ్డు వేలం పాట




# రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!

## గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్

- తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి
- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు



**హైదరాబాద్,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. **మిగతా 2లో...**

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను

# తీసుకు రాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,5 (పిసిడబ్ల్యూ న్యూస్):** మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు **మిగతా 2లో...**



## సిఎం రేవంత్‌తో జర్మన్ ఫార్మా ప్రతినిధుల భేటీ

### తెలంగాణలో మెడికల్ ఈక్విప్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి



**హైదరాబాద్,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని జర్మనీకి చెందిన బెబిగ్ మెడికల్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు- చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ తెలిపారు..అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సిఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు-, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు- చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# నేడే నిమజ్జనం

- నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం
- ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు
- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్దంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు **మిగతా 2లో...**



## పెట్టుబడుల ఆకర్షణకు సహకరించండి

### ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

### ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ




## భారత్‌తో సంబంధాలు దిగజారాయి

### - ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్- అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మిగతా2లో...



## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం




కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం
పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

## భూభారతతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం

ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

విఎవో, విఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర

జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి




# కెసిఆరే సుప్రీం

- ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
- కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృధా
- దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లంబన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసిం చారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. **మిగతా 2లో...**



# రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!



**(మొదటి పేజి తరువాయి)**
హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజీవ్రాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజీవ్రాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.
చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్
పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణకు సహకరించండి

## ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ
## ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-



బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

# జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకురాలేం

**(మొదటి పేజి తరువాయి)**
సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు- విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

## పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# నేడే నిమజ్జనం

**(మొదటి పేజి తరువాయి)**
శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్‌అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు
కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు

### ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ



సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# భారత్‌తో సంబంధాలు దిగజారాయి

**(మొదటి పేజి తరువాయి)** భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు- ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం

## జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగిం చిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పుల ను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మా ర్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నా రని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు.

# కెసిఆరే సుప్రీం

**(మొదటి పేజి తరువాయి)**
మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు.తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది.

# నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలి




**హన్మకొండ సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యు న్యూస్):** ఏద్కైన నేరం చేస్తే కోర్టులో శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ ఏడాది జనవరి నెల నుండి ఆగస్టు మాసం వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో వివిధ న్యాయ స్థానాల్లో జరిగిన ట్రయల్స్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడటంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అభినందన సభను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథి గా పాల్గొని నిందితులకు కోర్టులో శిక్షలు పడటంలో కృషి చేసిన జాయింట్ డిప్యూటీ డైరక్టర్, డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దర్యాప్తు అధికారులు, కోర్టు, ప్రాసెస్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషన ర్ చేతుల మీదుగా ఘనం గా సత్కరించి ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఏన్నడూ లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడిన శాతం పెరిగిందని ఇది ఏ ఒక్కరి వలన జరిగిందని కాదని ఎవరికి వారు వారికి అప్పగించిన విధులను బాధ్యతా యుతంగా నిర్వర్తించడం ద్వారా ఇలాంటి మెరుగైన ఫలితాలను రావడం జరిగిందని కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది జరిగిన ట్రయల్ కేసుల్లో మొత్తం 16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని ఇందులో 6 హత్య కేసుల్లో ఐదు కేసు ల్లో యావజ్జీవ కారాగార శిక్ష పడగా, ఒక కేసులో పది సంవత్సరాల జైలు శిక్షను కోర్టు విధించగా, నాలుగు ఆత్యాచారం కేసుల్లో రెండు కేసుల్లో జీవితఖైదు, మరో రెండు కేసుల్లో ఇరువై సంవత్సరాల జైలు విధించగా, ఎస్టీ, ఎస్సీ మానభంగం కేసులో ఏడు సంవత్సరాలు, చోరీ మరియు ఇతర కేసులకు సంబంధించి ఐదు కేసుల్లో మూడు సంవత్సరాల చోప్పున జైలు విధించడం జరిగిందని నిందితులకు శిక్షలు పడటం ద్వారా బాధితులను న్యాయం జరగడంతో పాటు కోర్టు, పోలీసుల పై ప్రజలకు నమ్మకం గౌరవం పెరుగు తుందని నేరస్తులకు పడటం కోసం పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయం లో పని చేయాల్సిన అవసరం వుందని ఇందుకోసం ఇన్స్పెక్టర్ స్థాయి పోలీస్ అధికారిని కోర్టు మానిట రింగ్ అధికారిగా నియమించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి రవి, వరంగల్ ప్రాసిక్యూషన్ ఆఫ్ జాయింట్ డిప్యూటీ డైరక్టర్ రాములు, సంగారెడ్డి జిల్లా ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరక్టర్ సత్యనారయణ సిసిఆర్బి ఏసిపి దేవిడ్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంతోషి, శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి, పావని, రాజమల్లా రెడ్డి, దుర్గాబాయి, భరోసాకేంద్రం న్యాయధికారి నీరజ, ఇన్స్పెక్టర్లు శ్రీధర్, ముస్కా శ్రీనివాస్, రవికుమార్, కరుణాకర్, పుల్యాల కిషన్, ఎస్.ఐ నర్సింహరావుతో పాటు సిసిఆర్బి సిబ్బంది, కోర్టు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హెూంగార్డ్సు పాల్గోన్నారు

# నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు


● నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
● చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో నిమజ్జన ప్రక్రియను ప్రారంభించిన మేయర్, జిల్లా కలెక్టర్ ● అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్న మేయర్




**హన్మకొండ సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యు న్యూస్):** నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ గుండు సుధా రాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద లు తెలిపారు. శుక్రవారం వరంగల్ పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద టెంకాయ సమర్పించి నిమజ్జనాన్ని మేయర్, కలెక్టర్ లు సంయుక్తం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇందుకోసం పది రోజుల ముందుగానే రూ. 1 కోటి 20 లక్షలు కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించి వివిధ శాఖల సమన్వయం తో పనిచేసేలా ప్రతి డిపార్ట్మెంటును సమన్వ యం చేసుకుంటూ లైటింగ్ ఏర్పాట్లు, సివిల్ పనులు, క్రేన్ల ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి నిమజ్జన ప్రాంతం (పాయింట్) లో కార్పొరేషన్ ద్వారా నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని పూర్తి స్థాయిలో నిమజ్జనం అయ్యే విధంగా వారు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటారని నిమజ్జన ప్రాంతంలో మత్స్యశాఖ ద్వారా గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులను కూడా అందుబాటులో ఉంచామని కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ లో ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని, పోలీస్ ఇరిగేషన్ మైన్స్ ఫిషరీష్ కార్పొరేషన్ తో సహా అన్ని విభాగాల అధికారుల సమన్వయం తో అత్యంత భక్తి శ్రద్ధలతో పండగ వాతావరణంలో నిమజ్జనం శనివారం మధ్యాహ్నం వరకు జరుగుతుందని సాంప్రదాయంగా చిన్న వడ్డేపల్లి చెరువులోని నిమజ్జనాన్ని ప్రారంభించ డం ఆనవాయితీగా వస్తుందని, నిమజ్జనం సందర్భంగా టెంకాయ సమర్పించి ప్రారంభించడం జరిగిందని మేయర్ తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ప్రధాన 17 చెరువులలో 6500 విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చిన్న వడ్డేపల్లి చెరువులోనే 4000 విగ్రహాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ఏడు క్రేన్లు ఏర్పాటు చేసి షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని అన్నారు. ఉర్సు గుట్ట చెరువులో వెయ్యి విగ్రహాల వరకు, గురజాల చెరువు నర్సంపేటలో, పర్వతగిరి చెరువుల్లో నిమజ్జనంకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఒక క్రేన్ కి మూడు షిఫ్ట్ లలో 30 మంది ఇరిగేషన్ అధికారులను చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలను స్పెషల్ ఆఫీసర్లను నియమించి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నిత్యం పర్య వేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద ఇరిగేషన్ పారిశుధ్య, మత్స్యశాఖలకు చెందిన సిబ్బంది మూడు షిఫ్ట్ లలో పని చేస్తారన్నారు. 71 గజ ఈత గాళ్లను అందుబాటు లో ఉంచడం జరిగిందన్నా రు. శోభాయాత్ర సమయం లో ట్రాఫిక్ నియంత్ర జరిగేలా శాఖ సహకారంతో చర్యలు తీసుకుంటున్నాను అన్నారు. ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని శనివారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో ఏడు క్రేన్లను నిమజ్జనానికి అందుబాటు లో ఉంచామని వరంగల్ పరిధికి సంబంధించి సుమారు వెయ్యి విగ్రహాలు నిమజ్జనానికి ఇక్కడికే వస్తాయని అధికారులు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులను కేటాయించడం జరిగిందని రాత్రి వేళలో కూడా నిమజ్జనం జరుగు తుందని కావున అధికారులు కూడా అందు బాటులో ఉంటారని రాత్రి మొత్తం కూడా నిమజ్జనం కొనసాగుతుందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత బస్వరాజు కుమారస్వామి, డి సి పి. షేక్ సలీమా,సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏ సి పి శుభం,ఇరిగేషన్ బల్దియా ఈ ఈ లు కిరణ్ భీమ్ రావు ఏం హెచ్ ఓ డా.రాజేష్ ట్రాఫిక్ ఏ సి పి సత్య నారాయణ తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్ట వారి వీధిలో లడ్డు వేలం పాట

● 18100కు దక్కించుకున్న బరిగేల రఘు శోభ దంపతులు



**పరకాల,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని 12వ వార్డులోని పిట్ట వాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన లడ్డుకు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. భక్తుడు బరిగల రఘు శోభ దంపతులు వేలంపాటలో 18,100 రూపాయలకు దక్కించుకున్నాడు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడం తో సంతోషం వ్యక్తం చేశాడు. ఉత్సవ నిర్వాహకులు ఈ దంపతులకు లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. అనంతరం మహిళలు డప్పు చప్పులతో కోలాటాలతో డాన్సులు చేస్తూ ఊరేగింపు తో వెళ్లి చలి వాగులో గణేశుని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్టరవీందర్, పిట్ట రఘు, పిట్ట కిషోర్, వీణవంక రాజు, సునీల్, రమణ, వీరన్న మరియువార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి లడ్డు వేలం పాట





**ములుగు,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ గౌస్ పల్లి, కటాక్షపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి ఉత్సవాల్లో భాగంగా లడ్డు వేలంపాట ఘనంగా జరిగింది. వేలంపాటలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరికి 7,100 రూపాయలకు లావణ్య – శ్రీనివాస్ దంపతులు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వడికిరా రాజు, మధరబోయిన రాజు, సంఘ శంకర్, మారేపల్లి రాజన్న, రఘు, ఈరుమల రాజు, నరేందర్, వెంకటేష్, రమేష్, కంది రాజన్న, కృష్ణ, సర్దార్, ప్రవీణ్, రవి, కార్తీక్, బిక్షపతి, నాగరాజు, నిమ్మ నాగరాజు, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న గణపయ్య నేడు గంగమ్మ ఒడికి...



**ములుగు,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామంలోని ప్రగతి యూత్ ఆధ్వర్యంలో గణనాధుని లడ్డూ వేలంపాట నిర్వహించగా, ఈ వేలంపాటలో సుంకరి రాజు గారు రూ. 10,016/- కు లడ్డూను దక్కించుకున్నారు. గడపగడపకు పూజలందుకొని ఊరంతా చిన్నా-పెద్దా ఉత్సాహంగా నవరాత్రులు జరుపుకున్నారు. పల్లెటూర్ల పదజాలంతో "గణేష్ మహారాజ్ కి జై" అంటూ డప్పు చప్పుళ్లు, నృత్యాలతో గౌస్‌పల్లి వినాయక నిమజ్జనం ఆకట్టుకుంది.ప్రగతి యూత్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంలో గణనాధుని ఘనంగా నిమజ్జనం చేశారు.

# శ్రీ సత్య నిలయం అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం




**వరంగల్,సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ సత్య నిలయం అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అపార్ట్మెంట్ వాసులు ఏక మనస్కులై విఘ్నేశ్వరుని సేవలో పూజలు, భజనలు, మంగళహారతులు సమర్పించారు.ఈ వేడుకలలో భాగంగా కుంకుమ పూజ, సరస్వతి పూజలు నిర్వహించిన కార్యక్రమాలు అపార్ట్మెంట్ పిల్లలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.నవరాత్రుల సమాప్తి సందర్భంగా శుక్రవారం అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా మంగళహారతులు సమర్పించి, వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శ్రద్ధా భక్తులతో నిర్వహించారు.

# కమాండ్ కంట్రోల్ నుండి శోభాయాత్రను పరిశీలించిన సీపీ



**హన్మకొండ సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యు న్యూస్):** గణేష్ నిమజ్జనం శోభా యాత్రకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను, నిమజ్జన ప్రాంతాలు, శోభా యాత్ర నిర్వహించే మార్గాలలో ప్రస్తుత స్థితి గతులపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షించారు. నిమర్జనం మరియు శోభాయాత్ర కై ఏర్పాటు చేసిన 583 సీసీ కెమెరాలకు సంబంధించిన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు తిలకిస్తారని సిపి పేర్కొన్నారు.

# ఫాదర్ కొలంబో నర్సింగ్ కళాశాలలో ఓనం పండుగ



**హన్మకొండ సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యు న్యూస్):** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం, మదర్ థెరీసా పండుగ, మరియు ఓనం పండుగ సందర్భంగా, హన్మకొండ జిల్లా ఖాజీపేట ఫాతిమా నగర్ లో ఉన్న ఫాదర్ కొలంబో నర్సింగ్ కళాశాలకు ముఖ్య అతిథిగా వరంగల్ మేత్రా సనం పాలనాధికారి ఫాదర్ దుగ్గంపూడి విజయ పాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మించడంలో ఉపాధ్యా యులు గొప్ప భూమిక పోషిస్తారని, తద్వారా విద్యార్థులు తమకు నచ్చిన వృత్తిలో స్థిరపడి ముందుకు సాగుతారని, తాను చదువు కున్న రోజులు గుర్తుకు తెచ్చుకుంటూ తాను ఏ విధంగా దైవ సేవకుడిగా మారిన విధానం గురించి చాలా వివరించారు. నర్సింగ్ కళాశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో నర్సింగ్ విద్యార్థులు కేరళ సంస్కృతికి తగినట్లు నృత్య గీతాలతో అలరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఫాదర్ సంపత్, ప్రిన్సిపల్ టి. మాధవి, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఆంటోనీ, మరియు ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# హసన్ పర్తి మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

● ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం





**హన్మకొండ సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యు న్యూస్):**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి మండల పరిషత్ సమావేశ హాలులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి హసన్ పర్తి మండలం లోని 20 మంది ఎంపికైన ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన రవి, "ఉపాధ్యాయ వృత్తి సమాజం లో అత్యంత గౌరవ నీయమైనది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సేవ చేయడం ఒక అదృష్టం. మీరు ఈ వృత్తిలో అంకిత భావంతో మరింత కృషి చేయాలి" అని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు జాతి నిర్మాణంలో పునరంకిత మవ్వాలి. ఉత్తమ పౌరులు తరగతి గదుల నుంచే తయారవుతారు. తరగతి గదుల్లో తయారైన నాయకులే దేశ పార్లమెంటు లో కూర్చుంటారు" అని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయు లు, సిఆర్పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఆలపించిన ప్రార్థనా గీతం, ఉపాధ్యాయులపై ప్రదర్శించిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది.

## హైదరాబాద్‌కు తరలిన జిపిఓలు



**ములుగు,సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు( జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు.హైదరాబాద్ లో నియామక పత్రాలను స్వీకరించేందుకు ములుగు కలెక్టరేట్ కార్యాలయం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో జిల్లాకు సంబంధించిన 50 మంది జిపిఓ లు హైదరాబాద్ కు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

### బాలగౌని సాయి చరణ్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలో గత 9 రోజుల వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వందకి పైగా మండపాలను సందర్శించి, కొన్ని వేల మంది ప్రజలతో పరిచయం అవ్వడం,వారి ఆత్మీయతను,ఆశీస్సులను పొందడం నాకు ఎంతో ఆనందం,గౌరవంగా భావిస్తున్నాను.మీ అందరి ప్రేమ, ఆశీస్సులు భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేసే శక్తిని నాపై నింపాయి. మీ అందరి సహకారం, ఆశీర్వాదాలే నా బలం. ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న ఘనపయ్య గంగాధరలో గణపతి లడ్డు వేలము



**గంగాధర సెప్టెంబర్ 5 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలో కొండన్నపల్లి హనుమాన్ టెంపుల్‌లో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుపుకొని చివరి రోజున లడ్డువేలము చేయడం జరిగింది. కొండన్న పల్లి హనుమాన్ టెంపుల్ వద్ద వినాయక లడ్డూ వేలం పాటలో 90 వేల రూపాయలకు తొర్రికొండ అంజయ్య దంపతులు దక్కించుకోవడం జరిగింది. గణేష్ మహారాజ్ కి జై అంటూలతో నృత్యాలు చేసుకుంటూ వినాయక నిమజ్జనం ఆకట్టుకున్నది.ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి సంతోషాన్ని వ్యక్తం చేసినారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్

### - నర్సంపేట డిపో సిబ్బందిని అభినంధించిన డిపో మేనేజర్

**నర్సంపేట, సెప్టెంబర్ 05, (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ యందు శుక్రవారం రోజు ఉదయం 6గంటలకు నర్సంపేట బస్టాండ్ యందు వేములవాడ బస్సు ముందుగా ఎక్కి దిగి మళ్ళీ హన్మకొండ బస్సు ఎక్కిన నర్సంపేట టౌన్ ఎన్ జిఓ కాలనీ కి చెందిన కీసర రజిత అనే ప్రయాణికురాలు మనీ పర్సు పోగొట్టుకుంది. బస్సు డ్రైవర్ సహకారంతో బస్టాండు కంట్రోలర్ మల్లికార్జున్ అట్టి పర్సు అందులో ఆధార్ కార్డు, 7200 రూపాయలు నగదు, రెండు బంగారు ఉంగరాలు అట్టి ప్రయాణికురాలకు అందజేయడం జరిగింది.ఆమె డిపో సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.నిజాయితీ చాటుకున్న సిబ్బందిని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బస్సు డ్రైవర్ ఎన్ మహేష్, తదితరులు ఉన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన హర్యాన మాజీ గవర్నర్ బండారు

- సంగారెడ్డిలోని ఇంటికి వచ్చి కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించిన దత్తాత్రేయ
- సీఎం రేవంత్ రెడ్డి అడిగి మరీ ఆయన కోటాలో నిర్మలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇచ్చారు
- దత్తాత్రేయకు వివరించిన జగ్గారెడ్డి
- తాను రాసిన 'ప్రజల కథే నా ఆత్మకథ ' పుస్తకాన్ని జగ్గారెడ్డికి అందించిన దత్తాత్రేయ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** అక్టోబర్ 3న హైదరాబాద్ లో జరిగే అలయ్ బలయ్ కార్యక్రమానికి జగ్గారెడ్డిని ఆహ్వానించిన మాజీ గవర్నర్. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, జగ్గారెడ్డిల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది.దత్తాత్రేయతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న జగ్గారెడ్డి.పార్టీలకతీతంగా ఏవిధంగానైతే మీరు సేవలు చేశారో మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని నేను మీలాగే పార్టీలకతీతంగా సేవ చేస్తున్నానని దత్తాత్రేయ కు తెలిపిన జగ్గారెడ్డి.ఆరోజుల్లో పనికోసం తన వద్దకు వచ్చే వారికి దత్తాత్రేయ చిట్టీ రాసిచ్చేవారనీ, పని పూర్తయిందా ? లేదా? అన్న విషయాన్ని సైతం వాకబు చేసేవారని జగ్గారెడ్డి గుర్తు చేశారు.తానూ దత్తాత్రేయ నుండి కొన్ని విషయాలను నేర్చుకున్నాననీ ఆయన స్ఫూర్తి తో ప్రజా సేవ చేస్తున్నానని జగ్గారెడ్డి దత్తాత్రేయ కు వివరించారు.లాలాగూడ రామాలయంలో దత్తాత్రేయ సమక్షంలోనే తన పెళ్లి జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు.గత ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మీరు పార్టీ కోసం ఎంతో పనిచేశారన్నారు.మీకు నియోజకవర్గం లో ప్రోటోకాల్ ఉండాలని,సీఎం గా తన కోటాలో నా భార్య నిర్మలకు కార్పొరేషన్ చైర్మెన్ ఇస్తానని అన్నారు.ఈ పదవి సీఎం గా నా కోటాలో ఇస్తున్నానని, రాహుల్ గాంధీకి కూడా ఇదే విషయం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని దత్తాత్రేయకు వివరించిన జగ్గారెడ్డి.టీజీఐఐసి చైర్మెన్ ఇవ్వాలని తాను అడిగానని, అడిగిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చాడని జగ్గారెడ్డి దత్తాత్రేయ కు తెలిపారు.ఆరోజుల్లో నలభై ఏళ్ల క్రితం దత్తాత్రేయ తో కలిసి పనిచేసిన పన్యాల ప్రభాకర్, బిహెచ్ఈఎల్ అంజయ్య, మిఠాయి నారాయణ, మిఠాయి వీరన్న, రెడ్డి పల్లి విఠల్ గౌడ్, బెస్త నర్సింగ్,తోపాజి అనంత్ కిషన్ తదితరుల జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- సమయం వృథా చేయకుండా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి - కరస్పాండెంట్ సయ్యద్ నసీర్












**పెద్దపల్లి సెప్టెంబర్ 05 (పిసి డబ్ల్యూన్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ పాఠశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పూల వర్షం కురిపిస్తూ ఆత్మీయంగా స్వాగతించారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలు చెప్పి తమ ప్రత్యేకతను చూపించారు. చిన్నారులు సంతోషంతో, ఉత్సాహంతో కార్యక్రమాలలో పాల్గొని పాఠశాల ఆవరణను సందడిమయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల విద్యాశాఖ అధికారి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "ఉపాధ్యాయులు చెప్పే మాటలు, పాఠాలను శ్రద్ధగా విని, వాటిని జీవితంలో ఆచరించాలనీ కోరారు. విద్య అనే వెలుగుతోనే మన భవిష్యత్తు ప్రకాశిస్తుంది అని తెలిపారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, కృషి ప్రతి విద్యార్థిలో ఉండాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తేనే మీరు మంచి పౌరులుగా ఎదగగలరు" అని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మరియు ఉపాధ్యాయుల బృందం కలిసి ఎంఈఓ మహేష్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. వారు ప్రతిరోజూ ఎంతో శ్రమిస్తూ తమ జీవితంలోని అమూల్యమైన సమయాన్ని విద్యార్థుల కోసం ఇస్తున్నారు అని తెలిపారు. ఉపాధ్యాయుల పాఠాలు శ్రద్ధగా విని, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివితేనే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరు అని తెలిపారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పిల్లలందరూ వారి ఒక్క తరగతి క్లాస్ టీచర్ ను సన్మానించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుమ్, జెస్సి, సుప్రియ, సుమలత, అభిలాష, మహాలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ సూపర్ స్టోర్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ



**గంగాధర సెప్టెంబర్ 5(పిసి డబ్ల్యూ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో శ్రీ గణేష్ సూపర్ స్టోర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి సందర్భంగా కుంకుమ పూజ ఘనంగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరము అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తే ప్రళయమే...

- బీసీ రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అమలు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి






**ఖమ్మం, సెప్టెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తే ప్రళయమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి లు అన్నారు. ఖమ్మం నగరంలోని ఖానాపురంలో శుక్రవారం జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి లు మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ లాగా అడ్డుకుంటే రాష్ట్రంలో ప్రళయం సృష్టిస్తామని హెచ్చరించారు. జనాభాలో 56శాతం ఉన్న ప్రజలకు న్యాయం చేయటం కోసం అందరూ సహకరించాలన్నారు. బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఏ రాజకీయ పార్టీని వదిలిపెట్టమని, ఆ పార్టీలను బీసీలకు శాశ్వతంగా దూరం చేస్తామని, బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. సంఘ నిర్మాణ కోసం ప్రతి బీసీ బిడ్డ ముందుకు రావాలని, ఫీజు రియంబర్స్మెంట్ ను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో పేద విద్యార్థులకు ఇబ్బందులు ఉంటాయన్నారు. బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య ఉద్యోగ రంగాల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మసనం శివరామకృష్ణను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. శివరామకృష్ణ మాట్లాడుతూ.. తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్యనిర్వాహక అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. వారు ఏ కార్యక్రమం తలపెట్టిన విజయవంతం చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, సీనియర్ నాయకులు బొడ్డు కృష్ణ, మోడేపల్లి వెంకటాచారి, ఎనుముల రాము యాదవ్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, పులిపాటి సంపత్, గుడ్ల శ్రీను, దరిపల్లి సాంబయ్య, చందా వీరభద్రం, అమృతం మల్లికార్జున్, కమర్థపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ప్రశాంతమైన వాతావరణంలో ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలు

- పాతబజార్ నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.
- టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు
- ప్రశాంత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేయాలని కోరిన కేంద్ర మంత్రి
- టవర్ సర్కిల్ వద్దకు భారీగా తరలివచ్చిన భక్తులు





**కరీంనగర్,సెప్టెంబర్5(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లో శుక్రవారం సాయంత్రం ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు జరిగాయి. నగరంలోని పాతబజార్ వద్ద ఏర్పాటు చేసిన నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాతే గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీ. 1946లో ప్రారంభమైన ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పాతబజార్ నెంబర్ 1 గణేష్ మండపం వద్దకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తులు వినూత్న రీతిలో బండి సంజయ్ కు స్వాగతం పలికారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో విధులు నిర్వహించిన పోలీసులను శాలువా కప్పి సన్మానించారు. అక్కడి నుండి నేరుగా కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. మరోవైపు టవర్ సర్కిల్ వద్దకు భారీగా భక్తులు తరలివచ్చారు. యువకులు, చిన్నారులతో టవర్ సర్కిల్ కోలాహలంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో టవర్ సర్కిల్ సందడిగా మారింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు ఈరోజు కరీంనగర్ లో నిమజ్జన ఉత్సవాలకు సిద్ధమయ్యారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. గత 79 సంవత్సరాలుగా పాతబజార్ లోని నెంబర్ 1 వినాయకుడికి పూజలు చేసిన తరువాతే మిగిలిన గణేశ్ విగ్రహాలన్నీ టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనోత్సవాలకు వెళ్లడం సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. ప్రతి ఇంట్లో, అపార్ట్‌మెంట్లలోనూ గణేశ్ విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తియుత వాతావరణంలో జై గణేశ్, జై శ్రీరాం, భారతమాతాకీ జై నినాదాల మధ్య ప్రశాంతంగా నిమజ్జన ఉత్సవాలను జరుపుకుందాం. దయచేసి తప్పుడు ప్రచారాలను నమ్మకండి. పోలీసులు, అధికారులకు సహకరించాలని కోరుతున్నా.





# ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో వసతుల కొరత.

- విద్యార్థులు అనేక ఇబ్బంది పడుతున్నారు.
- లైట్స్, ఫ్యాన్స్ సమస్య పరిష్కరించాలి..!
- మరుగు దొడ్లు లేక అడ్మిషన్లు తిరస్కరించే పరిస్థితి ఏర్పడింది.
- SFI ఆధ్వర్యంలో MRO కార్యాలయంలో వినతి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువులోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద,మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున అడ్మిషన్స్ తీసుకుంటున్నారు, కానీ అక్కడ విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేక పేద విద్యార్థుల అడ్మిషన్స్ వెనక్కి తీసుకుని వెళ్తున్న పరిస్థితి ఎదురవుతుందని అక్కడి విద్యార్థులు వాపోయారు,దీంతో పాటు కాలేజీ లో ఉన్నటువంటి బెంచులు సరిగ్గా లేక విద్యార్థులు కూర్చోడానికి ఇబ్బంది పడుతున్నారు,ఎలక్ట్రికల్ లైట్లు ఫ్యాన్ సరిగ్గా లేవు. దీని వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కావున తమరు ఈ విషయంలో తమరు చొరవ తీసుకుని,అదనపు కొత్త బెంచులు చేయించగలరని, విద్యార్థులకు సరిపడా సౌకర్యాలను కల్పించగలరని కొత్త మరుగుదొడ్లు నిర్మించాలని, తక్షణమే ప్రభుత్వం స్పందించాలని SFI జిల్లా కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఈ సమస్యపై MRO కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కన్వీనర్ సామ్సన్ నాయకులు,వర్ధన్,ప్రేమ దాస్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

- మతోన్మాదులు పోరాటాన్ని వక్రీకరిస్తే చరిత్ర క్షమించదు
- కష్టజీవులకు ఎప్పుడూ అండగ ఎర్రజెండా ఉంటుంది
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీర మల్లేశం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాడు భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం,దున్నేవానికే భూమి కావాలని,దొరలు, భూస్వాముల దోపిడీ పీడనకు,వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఎర్రజెండా నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ కుల,మతాలకతీతంగా ఐక్యం చేసి 10 లక్షల ఎకరాల భూములు పంచిన 4,500 మంది రక్తతర్పణం గావించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం మాట్లాడుతూ ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని, ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చరిత్రను వక్రీకరించి, ఆనాడు జరిగిన పోరాటాన్ని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారని దీనిని ప్రజలు, చరిత్ర క్షమించదని తగిన బుద్ధి మతోన్మాదులకు చెబుతారన్నారు అని అన్నారు.సమాజంలో దోపిడీకి గురవుతున్న కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని, ప్రపంచ చరిత్రలో ఏ దేశంలో కానీ కష్టజీవుల పక్షాన నిలిచింది, అనేక దేశాలలో విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని తెలిపారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని, ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూ పంపకం కీలకాంశంగా ఉందని, దున్నేవానికే భూమి కావాలని ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా నాయకత్వన 10 లక్షల ఎకరాల భూములను పంచిందని, ఆ ఎజెండా నేటికీ పాలకవర్గాలు పూర్తి చేయలేదని ఇప్పటికీ మిగులు భూములు ఉన్నాయని, భూమిలేని నిరుపేదలకు భూమిని పంచడంలో విఫలమయ్యారన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక ప్రజలు తలదాచుకోవడానికి నీడ లేక అల్లాడుతున్నారని అలాంటి నిరుపేదలకు రాష్ట్రంలో 1,70,000 ఎకరాల మిగులు భూములు ఉన్నాయని కనీసం 60 గజాల ఇంటి జాగా ఇచ్చే పరిస్థితిలో కూడా పాలకులు లేరని విమర్శించారు. తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిలువ నీడలేని నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటాలు చేస్తుంటే నిర్బంధాలు ప్రయోగిస్తున్నారు, తప్ప పేదలకు ఇంటి జాగా ఇవ్వడం లేదని ఇలాంటి పాలకులకు ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి ఏరియా కమిటీ సభ్యులు బి, శ్రీనివాస్,పి ప్రభాకర్, ఎం బాలరాజు,బి శోభ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు అందని వేతనాలు

- సంవత్సరం గడిచినా అందని ద్రాక్షలా నెలవారీ జీతాలు.
- కాంగ్రెస్ పార్టీ అంటే కమిషన్ల పార్టీనా
- కాంట్రాక్టర్లకు బిల్లులు కావాలంటే%%కమిషన్ ముట్టజెప్పాల్సిందేనన్న మాట!
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందా... లేక కమిషన్ల ప్రభుత్వం నడుస్తోందా అనే విషయం పూర్తిగా ప్రజలకు అర్థం కావడం లేదని అంటున్న ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయాలంటే అమ్యామ్యాలు అప్పచెప్పక తప్పదు అనే దురాశ వల్ల రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథలో పనిచేస్తున్న 18,000 కార్మికులకు జీతాలు రాక అర్తనాదాలు చేస్తున్నారు. చివరికి మంత్రి పొంగులేటి స్వంత కంపెనీలో కూడా ఇదే పరిస్థితి ఉంటే రాష్ట్రం లో నడుస్తున్నది ప్రజాపాలనా లేక పీడించే పాలనా? ఈ క్రమంలో కంపెనీల వారిగా చూస్తే ఎస్కే ఎలక్ట్రికల్స్ కంపెనీ 12 నెలల జీతాలు కార్మికులకు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఎల్ %ఞ% టి 7 నెలలు,ఎవరెస్ట్ 6 నెలలు,రాఘవ 4నెలలు(పొంగులేటి), గోదావరి 3 నెలలు,గజ 2 నెలలు జీతాలు కార్మికులకు చెల్లించలేదని వినిపిస్తున్న వాదన. రాష్ట్రంలోని ఏ కంపెనీ కూడా ESI, EPF సక్రమంగా చెల్లించడం లేదు. వీళ్ల మీద ఏ లేబర్ కమీషనర్ చర్య తీసుకోవడం లేదు, ఎందుకు?కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు "ఏజెన్సీ వ్యవస్థ రద్దు %-% కార్పొరేషన్ విధానం తీసుకువస్తాం" అని కార్మికులను నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపుగ రెండు సంవత్సరాలు గడుస్తున్నా, కానీ నేడు తన జేబులు నింపే కమిషన్‌లకే ప్రాధాన్యం ఇస్తోంది ఈ ప్రభుత్వం.తెలంగాణ కు విముక్తి ఎన్నడు? అని ప్రశ్నిస్తున్న తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐ పి ఎస్ అధికారి, స్వేరో సంస్థ అధినేత డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎద్దేవా చేశారు.

# వివిధ ప్రాంతాల ఘననాథులను దర్శించుకున్న మాణిక్ యాదవ్






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడా కాలనీకి చెందిన హరివిల్లు కాలనీ, సూర్యోదయ కాలనీ, కిష్టారెడ్డిపేట్, శ్రీరామ్నగర్, ఇసుక బావి తదితర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయకుని అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు చేసి, ప్రసాదం స్వీకరించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.ఈ సందర్భంలో మాణిక్ యాదవ్ మాట్లాడుతూ వినాయక చవితి శుభసందర్భంగా ప్రతి ఇంటా గణనాథుని ఆశీస్సులు లభించాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలతో కలిసి ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే పార్టీ. ఇలాంటి పుణ్యకార్యాల్లో పాల్గొనడం నాకు గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు.

# హైదరాబాద్‌కు తరలిన జిపిఓలు



**హన్మకొండ సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు (జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందు కునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. హైదరాబాద్ లో నియామక పత్రాలను స్వీకరించేందుకు హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి 110 మంది జిపిఓ లు మూడు బస్సుల్లో హైదరాబాద్ కు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనా ధికారి గౌరీ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# No.1 యూత్ సభ్యులకు కుర్తాలు అందజేసిన మాజీ వార్డ్ సభ్యులు ఎం.డి మొహిజ్



**రామడుగు సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** గణేష్ నిమజ్జనం సంధ్భంగా రామడుగు మండల కేంద్రంలోని No.1 యూత్ రామడుగు సభ్యులకు మాజీ వార్డ్ సభ్యులు యం.డి మోహిజ్ కూర్తాలు అందజేశారు. వారు మాట్లాడు ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పొన్నం విజయ్, మాడిశెట్టి జయంత్, పూరెల్ల రాహుల్, పూరెల్ల నవీన్, సముద్రాల నిఖిల్, శకల్ల శశిధర్, మామిడి మహేష్, గంటే అనిల్ కుమార్, పంజాల వంశీ, బావు అవినాష్, మూల వంశీ, మాడిశెట్టి శ్రీ సాయి, సముద్రాల రోహిత్, ఎల్ అజిత్, కీర్తి గణేష్, అనుపురం పరుశురాం, ఎండి రైస్, సమీర్, బర్కత్, ప్రభాకర్, మున్నా, షారుక్, గఫర్, ఆదిల్, అష్టు, ముజాంబిల్, కుమార్, హన్సిక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకులు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటు

- ఎల్లయ్య పార్తివ దేహానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్మిక నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనేసంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలో గల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. బిహెచ్ఎల్ తో పాటు వివిధ పరిశ్రమల్లో కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం తుదికంటూ పోరాడిన మహోన్నత నాయకుడు ఎల్లయ్య అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# భారీ వర్షాలతో గుంతలమయంగా మారిన రోడ్లను మరమ్మతు చేయాలి

**అంటువ్యాధులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ కన్వీనర్ హరినాథ్ రెడ్డి...**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివైఎఫ్ఐ ఆఫీసులో జరిగిన కార్యకర్తల సమావేశంలో డివైఎఫ్ఐ కన్వీనర్ హరినాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, రోడ్లను వెంటనే బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గుంతల వల్ల ప్రయాణికులు గాయపడుతున్నారని, కాళ్లు, చేతులు విరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం మొత్తం రోడ్లను తక్షిణమే బాగు చేయాలని, లేకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు, అలాగే వర్షాల వల్ల అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆయన అన్నారు, అంటువ్యాధులు రాకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆయన అన్నారు, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేశ తల రాతను మార్చే విధాతలు గురువులు

**నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ తలరాతను మార్చే విధాతలు గురువులేనని మెట్టుశ్రీధర్ అన్నారు. ఊపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకునిసంగారెడ్డి జిల్లాలో తనకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇస్మాయిల్ ఖాన్ పేటలో విద్యను బోధించిన పద్మావతి టీచర్ ని ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ సన్మానించడం జరిగింది. తాము చదువుకునే సంధర్భంలో పుస్తకపాఠాలతో పాటు జీవితపాఠాలు భోధించి జీవితంలో ఉన్నతస్థానాలు చేరుకునేవిధంగ కృషిచేసారని విద్యార్థులందరికీ ఇష్టమైన టీచర్ గా ఉండేవారని మెట్టుశ్రీధర్ గుర్తుచేసుకున్నారు. సమాజంపట్ల అంకితభావంతో ఉండటానికి కారణం తనకు విద్యనేర్పిన అనేకమంది గురువులే కారణమని ప్రతీ ఒక్కరు గురువులను గౌరవించి లక్ష్యసాధనకోసం శ్రమించి దేశ భవిష్యత్ని ర్మాణంలో పాలుపంచుకోవాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.



PCW తెలుగు దినపత్రిక



## రుణమాఫీ జాబితా ప్లేక్సీ చింపేసి.. గ్రామ పంచాయతీలో బీరు సీసాలు పగలగొట్టి....!

**● కొత్తూరులో ఆకతాయిల దుశ్చర్య...**



**సిరోల్ సెప్టెంబర్ 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పోటోలతో ఉన్న రైతుల రుణమాఫీ జాబితా చింపేసి. గ్రామ పంచాయతీ కార్యాలయం లో బీరు సీసాలు పగలగొట్టిన సంఘటన సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామంలో జరిగింది.. ప్రత్యక్ష సాక్షులు స్థానికులు తెలిపిన ప్రకారం వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి గ్రామంలో వినాయక నిమజ్జనం సంధర్భంగా కోందరు నలుగురు యువకులు కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మద్యం సేవించి గ్రామ పంచాయతీ కార్యాలయం వెలుపల ప్రభుత్వం ప్రదర్శించిన రుణమాఫీ ప్లేక్సీ చింపేసి. కార్యాలయం తాళం పగులగొట్టి అందులో బీరు సీసాలు పగల గోట్టి కార్యాలయం లో మూత్రం పోశారు ఆకతాయిలు ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి అశోక్ సీరోలు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి కేసు నమోదు చేశారు.

## భక్తుల సర్వ విఘ్నాలు తీర్చే దేవుడు వినాయకుడు

**● ఖైరతాబాద్ బడా గణేశుడిని దర్శించుకున్న నీలం ● ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు ● ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ: నీలం మధు ముదిరాజ్.**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని ఖైరతాబాద్ విఘ్నేశ్వరుడు భక్తుల సర్వ విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలు ప్రసాదించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఖైరతాబాద్ లోని బడా గణేశుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రసిద్ధి చెంది, భక్తుల కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు. విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు నీలం మధును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు వీణ మాధురి, గంగాధర్ యాదవ్,నిశాంత్, మొగల్, సందీప్, రాజు,అజయ్, చిన్న, ఖైరతాబాద్ యూత్ సభ్యులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

**● చిట్కుల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.**

**● సర్వేపల్లి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన నీలం**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎదుటి వారికి విద్య అందించడం ద్వారా తమ విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని నమ్మి నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా విద్యను బోధించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకునిసంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లితో పాటు సావిత్రి బాయి పూలే, జ్యోతి బాపులే చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు విద్యనే పునాది అని నమ్మి ఆచరించిన మహెూన్నత వ్యక్తి రాధాకృష్ణ అని కొనియాడారు. ఒక ఉపాధ్యాయుడు తలుచుకుంటే విద్యార్థిని ఎంత ఎత్తుకు తీసుకెళ్ళగలరో తెలుసుకుని ఆచరించిన ఆ మహాపురుషుడు జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. నాలుగు దశాబ్దాలు ఉపాధ్యాయుడిగా విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగించి తత్వ శాస్త్రవేత్తగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా భారత రాష్ట్రపతిగా సేవలందించిన ఘనత ఆయన సొంతమన్నారు. మహనీయులు సర్వేపల్లి, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రజా ప్రభుత్వం కృషి

**దామోదర్ రాజనర్సింహ,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి**

**ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందేలా చర్యలు**

**నిరుపేదల ఆరోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే**

**ప్రజా ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య శాఖలో తొమ్మిది వేల పోస్టుల భర్తీ**

**రానున్న రోజుల్లో మరో ఎనిమిది వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం**

**ప్రతి జిల్లాలో డే కేర్ ,క్యాన్సర్ సెంటర్లో ఏర్పాటు**

**హైవేలలో ప్రమాదాలకు చికిత్స అందించడానికి ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**

**నారాయణఖేడ్ నియోజకవర్గం లో రూ.12.86 కోట్ల అభివృద్ధి పనులు**

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసిన మంత్రి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని నిరుపేద ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు రూ.12.86 కోట్ల విలువైన వాళ్ళు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మొదటగా నారాయణఖేడ్ జుక్కల్ చౌరస్తాలో. రూ.1.15 కోట్లతో చేపట్టనున్న కన్వెన్షన్ సెంటర్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నారాయణఖేడ్ మండలం జుక్కల్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో రూ.3.9 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ పార్కు శంకుస్థాపన చేశారు. దువ్వారు నుండి మనూరు మండలం ఎన్జీ అక్రనా వరకు ఉన్న ఆర్ అండ్ బి బీటీ రోడ్డు రూ .6 కోట్లతో చేపట్టనున్న పునరుద్ధరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నారాయణఖేడ్ పట్టణంలోని అంతర్గత రోడ్ల అనుసంధానానికి ఫార్మేషన్ రింగురోడ్డు ఏర్పాటు కోసం కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సిర్గాపూర్ లో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి లతో కలిసి మంత్రి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేద ప్రజలు నాణ్యమైన ఉచిత విద్యతో పాటు మెరుగైన ఉచిత వైద్య సేవలు ప్రభుత్వపరంగా అందించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న తొమ్మిది వేల పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్య శాఖలో మరో వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక డేకేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి గ్రామంలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలు ద్వారా రోగులకు క్యాన్సర్ స్క్రీనింగ్ తెలుస్తుంది నిర్వహించేలా సిద్ధం చేసినట్లు త్వరలోనే ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. హైవే రోడ్డులలో వ ప్రమాదాలు జరిగితే వెంటనే చికిత్స అందించడానికి ప్రమాదం జరిగిన 15 నిమిషాల్లో ఆసుపత్రికి చేరుకునేలా హైవేల వెంట ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. హైవేల వెంట ప్రతి 30 కిలోమీటర్ల పరిధిలో ఒక ట్రామా కేర్ సెంటర్ నో ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ లు అందుబాటులో ఉంచనున్నట్లు మంత్రి తెలిపారు. ఏ అవసరం ఉందో అక్కడ అవసరాన్ని బట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఏ రాత్రి పేషెంట్ వచ్చిన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ,అటవీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించిన మాదిరి పృథ్వీరాజ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు మాదిరి పృథ్వీరాజ్, లయన్స్ క్లబ్ పటాన్చెరువు ప్రెసిడెంట్ ప్రకాష్ రావు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని గుర్తు చేస్తూ,వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే టీచర్స్ డే, ఉపాధ్యాయుల త్యాగం, అంకితభావం, సమాజానికి అందిస్తున్న విశేష సేవలను గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలు మాత్రమే కాకుండా జీవన మార్గదర్శకత్వం కూడా అందిస్తున్నారని, ఒక ఉపాధ్యాయుడు తీర్చిదిద్దే శిష్యుడు సమాజంలో మార్పుకు కారకుడవుతాడని పృథ్వీరాజ్ ప్రత్యేకంగా పేర్కొన్నారు.తరతరాలకు జ్ఞానాన్ని అందిస్తూ, విద్యార్థుల కలలను నిజం చేసే ఉపాధ్యాయులు నిజమైన శిల్పులు అని అభిప్రాయపడ్డారు. ఈ సత్కారం ద్వారా ఉపాధ్యాయుల కృషి పట్ల గౌరవం, కృతజ్ఞతను తెలియజేయడం తో పాటు, సమాజంలో విద్య ప్రాముఖ్యతను మరింతగా చాటిచెప్పినట్టైంది అని ఆయన అన్నారు.

## ఎమ్ఆర్‌హెచ్ఎస్ పూర్వ విద్యార్థుల అల్యూమిని ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్నా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం అల్లిపూర్ గ్రామంలోని మెథడిస్ట్ రూరల్ హై స్కూల్ లో శుక్రవారం జరిగిన అలుమ్ని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై నరోత్తం పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు ఈ పాఠశాలలో చదివి ఈ రోజు చాలా ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఎందరో విద్యార్థులకు ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత ఎమ్ఆర్‌హెచ్ఎస్ స్కూల్ కె దక్కింది అని అన్నారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది చదువుకున్న ప్రతి ఒక్కరి జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞపకం.మనం జీవితంలో ఎంత గొప్ప స్థాయిలో ఉన్నా మన విద్యార్థి దశను గుర్తు చేసుకోవడానికి ఇది ఒక చక్కటి అవకాశం ఇక్కడ చదివిన ప్రతి ఒక్కరు ఎక్కడ ఉన్నా ఏ స్థాయిలో ఉన్న ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనాలి అన్నారు నేను ఇక్కడ చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్న అన్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మెథడిస్ట్ చర్చ్ జిల్లా అధికారి రేవ.సుకుమార్, ఎమ్ఆర్‌హెచ్ఎస్ ప్రిన్సిపల్ టి. సబితా స్వరాజ్,స్వామిదాస్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక వైద్య సేవలు క్లిష్టమైన ఆపరేషన్లు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి

**- సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్**





**పెద్దపల్లి, సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోపయ్య పల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే ప్లంబర్ కార్మికుడు ప్లంబింగ్ పని చేస్తూ కట్టర్ వల్ల అతని ఎడమ పాదం తెగిపోయి మరియు లోపల నరాలు కూడా తెగి మొత్తం పాదం నుజ్జు నుజ్జు అవడం జరిగింది. వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఇలాంటి గాయం చాలా జటిలము మరియు శస్త్ర చికిత్స చేయడం కూడా చాలా రిస్క్ తో కూడుకున్నది. అయినప్పటికి ఎముకల వైద్య నిపుణులు అయినా డా. కె. శ్రీనివాస్ రెడ్డి త్వరగా స్పందించి ఆ పేషెంట్ కు తెగిన నరాలను అతికించి, విరిగిన ఎముకలను కూడా అతికించడం జరిగింది. ఇలాంటి అరుదైన మరియు కష్టమైన ఆపరేషను మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం జరిగింది. కావున పెద్దపల్లి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకోవాలి అని అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు అలాగే అరుదైన శస్త్ర చికిత్స చేసిన డా. కె. శ్రీనివాస్ రెడ్డి మరియు డా. కృష్ణ వేణిల వైద్య బృందాన్ని అభినందించడము జరిగింది. అలాగే ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కూడా వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు.

# పెద్దపల్లిలో మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం





**పెద్దపల్లి, సెప్టెంబర్ 05 (పిసి డబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈరోజు మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక యువత, వివిధ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు చురుకుగా పాల్గొని, దాదాపు 114 మంది రక్తదానం చేయడం విశేషం. ఈ రక్తదానం ద్వారా అవసరమైన రోగులకు ప్రాణదానం జరుగుతుందని వైద్యులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మమతా రెడ్డి, ప్రముఖ న్యాయవాది సత్యనారాయణ రెడ్డి, ఏసీబీ అధికారి గజ్జి కృష్ణ, స్థానిక పోలీస్ శాఖకు చెందిన సిఐ, ఎస్ఐ పాల్గొన్నారు. పలువురు పట్టణ ప్రముఖులు కూడా హాజరై రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలిపారు. ముఖ్య అతిథులంతా మాట్లాడుతూ, రక్తదానం ఒక మహత్తరమైన సేవ అని, ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని సూచించారు. సమాజంలో అవగాహన పెంపొందించడం కోసం మర్కజీ మిలాద్ కమిటీ చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా చేపడతామని హామీ ఇచ్చారు. కమిటీ అధ్యక్షుడు రఫీఖుల్లా ఖాన్, కార్యదర్శి సలావుద్దీన్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇమ్రాన్, సయ్యద్ మజీద్ , జాహేద్ హుస్సేన్ , మిస్బా, మసరత్ , సయీద్ అహ్మద్ , సయ్యద్ ఆసిఫ్ , తబ్రేజ్ , సల్మాన్ , బబ్లు, యూసుఫ్ గారు తదితరులు ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేశారు.

# హిందూ ముస్లిం భాయి భాయి గంగా జమున తెహజీబ్‌కు కేరాఫ్ కరీంనగర్



- గణేష్ నిమజ్జనం రోజు మినరల్ వాటర్, లస్సీ, బాదం మిల్క్, కూల్ డ్రింక్స్, రోజ్ వాటర్ ను స్వంత ఖర్చులతో హిందూ సోదరులకు అందిస్తున్న ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్
- 2005 నుంచి నేటి వరకు మానవత్వమే అభిమతంగా జమ్.. జమ్ వెల్ఫేర్ సొసైటీ పేరిట దేశంలోనే ఆదర్శంగా సేవలు
- స్టాల్స్‌ను ప్రారంభించిన జిల్లా పోలీసు కమిషనర్ గౌష్ ఆలం.



**కరీంనగర్,సెప్టెంబర్5(పీసీడబ్ల్యూ న్యూస్):** మానవత్వమే అభిమతంగా, దేశంలో ఎక్కడా లేని విధంగా..మతసామరస్యానికి ప్రతీకగా, గంగా జమున తెహజీబ్ కు కేరాఫ్ కరీంనగర్ నగర వేదికగా, హిందూ-ముస్లిం భాయి భాయి అనే నినాదంతో జమ్.. జమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2005 నుండి ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు..తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తన స్వంత ఖర్చుతో హిందూ ముస్లిం సోదర భావాన్ని పెంపొందించేందుకు, మానవత్వపు పునాదిగా అద్భుతమైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని జిల్లా పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.. శుక్రవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా, నగరంలోని రాజీవ్ చౌక్ లో బాదం మిల్క్, మినిరల్ వాటర్, లస్సీ, గులాబ్ వాటర్ స్టాల్ ను సీపీ గౌష్ ఆలం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత పెద్ద స్టాల్ ను రాజీవ్ చౌక్ లో ఏర్పాటు చేసి సుమారు 30వేల ఉచిత మినరల్ వాటర్ బాటిల్స్, గులాబ్ వాటర్, లస్సీ.. బట్టర్ మిల్క్, బాదాం మిల్క్ ను పంపిణీ చేస్తూ..దేశంలోనే గులాం అహ్మద్ ఆదర్శంగాప్రాయుడన్నారు. దేశంలోనే భిన్నంగా..మత సామరస్యానికి ప్రతీకగా, గంగా జమున తెహజీబ్ కు కేరాఫ్ గా కరీంనగర్లో హిందూ-ముస్లిం అనే భేదభావం లేకుండా ఒక మంచి సాంప్రదాయాన్ని కొనసాగించే పద్ధతిలో భాగంగా గణేష్ నిమజ్జానికి వెళ్లే నగర హిందూ సోదరీ, సోదరుల కోసం ప్రత్యేకంగా స్టాల్ ను ఏర్పాటు చేసి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా త్రాగునీరు, శీతల పానీయాలు పంపిణీ




చేయడం ఎంతో మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. నిమజ్జనానికి వెళుతున్న అశేష జనానికి సరిపడా ఈసౌకర్యాన్ని జమ్ జమ్ వెలేర్ సొసైటీ ద్వారా స్టాల్ ఏర్పాటు చేసి సేవలందించడం మతసామరస్యానికి మారుపేరుగా నిలిచిందని కొనియాడారు. ప్రారంభోత్సవానికి వచ్చిన సిపి గౌస్ ఆలం కు అహ్మద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, విజయ్ కుమార్, వాసాల సతీష్, ఎస్బి శ్రీనివాస్, సిఐలు రాంచంద్రరావు, జాన్ రెడ్డి, సృజన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎస్బి ఎస్సై శ్రీనివాస్, ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, ఆతిన, ఆరిఫ్ అహ్మద్, సాజిద్, అబ్దుల్లా ఖాన్, ఉమ్మేజర్, షాకిర్ నఫ్హీ, ఇస్మాయిల్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ దాతని సన్మానించిన మాల సంఘం యువకులు



**రామడుగు సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోనిమాల సంఘం యువత..గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాల సంఘం యూత్ సభ్యులకు వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ పూరేళ్ల రాజాశేఖర్ వినాయక విగ్రహం స్పాన్సర్ చేసినందుకు గాను వారికి చిరు సన్మానం చేసి కలశం అందచేసిన మాల సంఘం యువత.పూరేళ్ల శేఖర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మూల వెంకటేష్, రామ్ పండు భాయ్, మాదం శివ, మాదం దీపక్ కుమార్, సూర్య ప్రకాష్,దిలీప్, పల్నాటి అభిలాష్,కృష్ణ జవ్వాజి వెంకటేష్ ,అనురాగ్ బాబు, మాదంచందుఅజయ్,సన్నీ,సిరికొండ అమర్, మధు, సాయి, కర్ణ శీనుఇతర పెద్దల, మహిళలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**రామడుగు సెప్టెంబర్ 0 5(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని లయన్స్ క్లబ్ గోపాల్ రావు పేట వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ భవన్ గోపాల్ రావు పేట లో ముగ్గురు ఉపాధ్యాయులు భర్కత్ అలీ, నేరెళ్ల అజయ్, దాసరి అజయ్ సన్మానించారుతర్వాత లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లు హన్మాండ్ల రాజిరెడ్డి, ఆనంతుల శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గోపాల్ రావు పేట మార్కెట్ లో ప్లాస్టి రహిత సమాజం కోసం క్లాత్ బ్యాగ్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్, సెక్రెటరీ పాకాల రాములు, కోశాధికారి గొడుగు అంజి యాదవ్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్స్ ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి, మూల అనంత రెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి గురు బ్రహ్మ అవార్డు (ఉత్తమ ప్రధానోపాధ్యాయులు)



**హన్మకొండ సెప్టెంబర్5(పీసీడబ్ల్యూ న్యూస్):** బుధవారం సాయంత్రం ఎస్ ఆర్ ఎఫ్ (శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్) 22 వ వార్షికోత్సవం మరియు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించు కొని రాష్ట్ర స్థాయి గురు బ్రహ్మ (ఉత్తమ ప్రధానోపాధ్యాయులు) అవార్డులను సురవరం ప్రతాప రెడ్డి (పొట్టి శ్రీరాములు) తెలుగు విశ్వ విద్యాలయం హైదరాబాదు నందు నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానం చేయడం జరిగినది 66 వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా



నికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ (రాంబాబు) కి లోక్ సత్తా అధ్యక్షులు మాజీ ఐఏఎస్ అధికారి జయ ప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందించడం జరిగినది ఆకుతోట శాంతారాం కర్ణ (రాంబాబు) గత 36 సంవత్సరాలుగా విద్యా రంగంలో చేస్తున్న విశిష్ట సేవలకు నాయకత్వానికి పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గా ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడానికి వన మహోత్సవంలో ఇప్పటివరకు 30 వేల చెట్లను నాటి సంరక్షించడం ప్రతి సంవత్సం ము 1500 మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులు తయారు చేయించి ఉచితముగా పంపిణీ చేయ డం కాలుష్య రహిత దీపావళి హెూలీ పండుగల నిర్వహణ జల సంరక్షణ నీటి పొదుపు వారోత్సవాలు ధరిత్రీ దినోత్సవం మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణ వేత్తగా గుర్తింపు తెచ్చుకున్నారు వీరు విద్యా పర్యావరణ సామాజిక రంగంలో చేస్తున్న సేవలకు ఇప్పటి వరకు ప్రభుత్వ మరియు వివిధ స్వచ్ఛంద సంస్థలు జిల్లా రాష్ట్ర స్థాయిలో 42 అవార్డులను వీరికి ప్రధానం చేయడం జరిగినది ఈ రాష్ట్రస్థాయి గురు బ్రహ్మ అవార్డు అందుకున్న సందర్భంగా ఆకుతోట శాంతారామ్ కర్ణ (రాంబాబు)ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియ జేసినారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం




**రామడుగు సెప్టెంబర్ 05 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుపుకొని పాటలో గణేష్ మహారాజ్ కి జై అంటూ నృత్యాలు చేసుకుంటూ వినాయక నిమజ్జనం ఆకట్టుకున్నదిి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి సంతోషాన్ని వ్యక్తం చేసినారు. శ్రీ వినాయక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ జలాలొద్దీన్ అక్బర్‌కు అభినందనలు తెలిపిన యునైటెడ్ టీం బృందం...



**కరీంనగర్,సెప్టెంబర్5(పీసీడబ్ల్యూన్యూస్):** మొహమ్మద్ జలాలొద్దీన్ అక్బర్ కీ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీస్, కరీంనగర్‌లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి లభించడంతో యునైటెడ్-టీం బృందం తరఫున అభినందనలు తెలిపినారు. గమనించదగిన విషయం ఏమిటంటే జలాలొద్దీన్ అక్బర్ స్వస్థలం హుజూరాబాద్ కాగా, వారు గత చాలా కాలంగా టి ఎన్ జి ఓస్‌లలో క్రియాశీల సభ్యులుగా ఉన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందిన సందర్భంగా యునైటెడ్ – టీం (తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్) బృందం రాష్ట్రాధ్యక్షులు మొహమ్మద్ షేక్ నిసార్ అహ్మద్ మరియు ఇతరులు కరీంనగర్‌లోని వారి నివాసమైన రిజ్వీ చమన్ వద్దకు వెళ్లి వారికి పుష్పగుచ్ఛం సమర్పించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముహమ్మద్ అఖీల్ అహ్మద్ (ఉర్దూ అధికారి), సయ్యద్ అసద్ (రిటైర్డ్ టీ.ఓ), అబ్దుల్ అజీజ్ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), ఎహ్తెషామ్ ఉద్దీన్ అజహర్ (ఎస్.టి.ఓ), వహీదుద్దీన్ (ఎం.ఆర్.ఓ), అయూబ్ ఖాన్ (ఆరోగ్య శాఖ), బషీర్ హుస్సేన్ (రెవెన్యూ), సయ్యద్ ముజఫ్ఫర్ అలీ, షారుక్ ఖాన్, జబీహ్, అహ్మద్ పాషా ( జూనియర్ అసిస్టెంట్స్ ) మరియు ఇతరులు హాజరయ్యారు.



# సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



- నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 05 (పిసి డబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి అమర్ నగర్ చౌరస్తా వద్ద గల స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావును ఉపాద్యాయులు ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచి పెద్దపల్లిలో నివాసం ఉంటున్న 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించారు. ఈ సమావేశంలో డీసీఈబీ సెక్రటరీ వాలుక హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, గవర్నమెంట్ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ రాంరెడ్డి, సీనియర్ హెడ్ మాస్టర్ చాట్ల ఆగయ్య, పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ వేగోళం సత్యనారాయణ, ట్రెజరర్ కర్రే ప్రవీణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామస్వామి, కార్యవర్గ సభ్యులు కిషన్ రెడ్డి, సంపత్



రెడ్డి, కనకయ్య, ఫణిందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం గద్దెల విస్తరణ ప్రణాళికలు

## మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయంను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్పి శబరిష్

### కొత్త మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా భక్తుల సౌలభ్యం కొరకు క్యూలైన్ ల ఏర్పాటు కు చర్యలు





**ములుగు జిల్లా,సెప్టెంబర్5(పీసీడబ్ల్యూన్యూస్):** శుక్రవారం ఎస్.ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఎస్పి శబరిష్ కొత్త మాస్టర్ ప్లాన్ అమలు లో భాగంగా గద్దెల ప్రకారం విస్తరణ ప్రణాళికలకు దేవాదాయ శాఖ అధికారులతో పాటు పోలీస్ అధికారులు భద్రతా ఏర్పాట్లకు అనుగుణంగా స్థలాన్ని పర్యవేక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పి శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంతం చుట్టూ కలియ తిరుగుతూ కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజు గద్దెలు వరుస ప్రకారం విస్తరణ ప్రణాళికలు సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కొరకు భక్తులు సౌలభ్యం గా క్యూలైన్ ల ఏర్పాటు విఐపి వివిఐపి ల ఎంట్రి తదితర అంశాలను క్షుణ్ణంగా చర్చించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీరస్వామి ములుగు డిఎస్పి రవీందర్ దేవదాయ శాఖ డిఈ సిహెచ్ రమేష్ బాబు సంబంధిత అధికారులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# యూరియా కొరాతనూ తీర్చాలిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది

● సిపిఎం జిల్లా నాయకులు కామ్రేడ్ అల్వాల వీరయ్య

**మరిపెడ సెప్టెంబర్5(పీసీడబ్ల్యూన్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక ప్రజా సంఘాల భవనంలో విలేకరుల సమావేశంలో కామ్రేడ్ వీరయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఈ సంవత్సరం ఖరీఫ్ కాలానికి దాదాపు 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, కేంద్రం కేవలం ఇప్పటివరకు 5:20 లక్షల మెట్రిక్ యూరియా మాత్రమే సరఫరా చేసిందని వివరించారు, తెలంగాణ రాష్ట్రంలో యూరియా విషయంలో ప్రతి జిల్లా, మండల కేంద్రల్లో రైతన్నలు పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తున్న యూరియా దొరకడం లేదని వివరించారు, రైతన్నలు అర్ధాకలీ తో పిఎసిఎస్ లా దగ్గర రాత్రి 4:30 గంటల నుండి క్యూ లైన్ లో ఉంటున్నారని వివరించారు యూరియా విషయంలో ఉదాహరణకి గత ఐదు రోజుల కింద మరిపెడ కేంద్రంలోని, వేల మందితో ధర్నా నిర్వహించామని, తెలిపారు, కేంద్రం ఇప్పటికైనా తక్షణమే స్పందించి యూరియా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు, రాష్ట్రంలో రైతన్నలు పిఎసిఎస్ కేంద్రాల వద్ద మరియు ఎరువుల దుకాణాల వద్ద నైటు,పగులు పడిగా పలు కాస్తున్నారని తెలియజేశారు, యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చొరవ మరింత పెరగాలని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్రం ఇవ్వడం లేదనే సాకుతో వాళ్ల మీద వదిలేస్తున్నారు తప్ప, గట్టి ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు, మన రాష్ట్రంలో వరి ,పత్తి లక్షల హెక్టార్లలాల్లో సాగు అవుతుందని తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వరి పండించడంలో మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యూరియానూ వెంటనే సరఫరా డిమాండ్ చేశారు లేకుంటే రాష్ట్రంలో యూరియా ఉద్యమం తప్పదని మరొకసారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం: భక్తుల కోలాహలం

**నరసింహుల సెప్టెంబర్5(పీసీడబ్ల్యూన్యూస్):** నరసింహుల పేట మండలంలోని అన్ని గ్రామాలలో యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో, కోలాటాలు, భజన పాటల నడుమ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మండల కేంద్రంలో మెయిన్ చౌరస్తా లో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక చవితి నుంచి తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథులను శుక్రవారం సాయంత్రం 8 గంటల ప్రాంతంలో నిమజ్జనం చేశారు నెల్లికుదురు ఆకేరువాగులో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో వినాయకుడిని నిమజ్జనం చేసినట్లు కమిటీ సభ్యులు కల్లెడ మధు తెలిపారుఈ కార్యక్రమంలో సిహెచ్ విక్రమ్ దసురు శ్రీనివాస చారి.కల్లెడ అభినయ్ రాజ్ కుమార్. కొండపత్తిని జగదీశ్వర్ కొండపత్తిని రమేష్ బత్తుల రమేష్ యాదగిరి శ్రీను ముత్తయ్య. నయీమ్ భాష. ఎండి అంజాత్. యాకయ్య మల్లికార్జున్ వేముల విజయ్ మంచాల వేణు. కే రమేష్. బొమ్మగాని సురేష్. గణేష్. అంకం రామకృష్ణ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**నెక్కొండ సెప్టెంబర్5(పీసీడబ్ల్యూన్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా గౌరవ ఎంఈఓ ఉండగా ముఖ్య అతిథులుగా మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి, మరియు తహసిల్దార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పదిమంది ఉపాధ్యాయులు గౌరవ సత్కారాన్ని పొందడం జరిగింది.ఉత్తమ ఉపాధ్యాయులుగా చంద్రుగొండ హై స్కూల్ ఉపాధ్యాయులు కే. కృష్ణారావు, అలంకాని పేట హై స్కూల్ ఉపాధ్యాయిని ఏ.రేణుక, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎన్ రాజి రెడ్డి, పాక శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాపురం, ఎం,శంకరయ్య, ఎస్ జి టి ఎంపీపీ ఎస్ సూరిపల్లి,పి.ప్రతాప్ ఎస్జిటి ఎంపీపీ ఎస్ యు పి ఎస్ అమీన్ పేట బిక్షపతి,ఎస్జీటీ నెక్కొండ ,ఏం సంపూర్ణ, ఎస్జిటి ఎంపీపీ ఎస్ తోపనపల్లి ,టి.ప్రసాద్ ఎస్ జి టి ఎస్ పత్తిపాక,బి సరిత సిఆర్టి కేజీబీవీ, నెక్కొండ లను సన్మానించడం జరిగింది.అన్ని కాంప్లెక్స్ ల ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు ఎంఐఎస్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# సుపరిపాలనే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

● బిజెపి పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్




**చిట్యాల, సెప్టెంబర్ 5. (పిసిడబ్ల్యు న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాలు , స్ప్రే పార్ట్స్, ఎరువుల పై 18% 12% నుంచి 5% కి తగ్గింపు ఆరోగ్య భీమా, జీవిత భీమా ప్రీమియం పై పన్ను 18% నుండి 0% కి తగ్గింపు. దేశ ప్రజలకు దసరా దీపావళి కానుకగా సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి ప్రధానమంత్రి మోదీ ఆగస్ట్ 15 న స్వతంత్ర దినోత్సవ ప్రసంగంలో సూచనప్రాయంగా GST సంస్కరణల గురించి మాట్లాడటం జరిగింది. కానీ ప్రజలు ఊహించిన దానికంటే తొందరగా ఊహించిన దానికంటే గొప్పగా GST పన్ను తగ్గింపు లు తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వం అనిముఖ్యంగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ని దృష్టిలో పెట్టుకుని తీసుకువచ్చిన ఈ పన్ను తగ్గింపులు స్వతంత్ర భారతంలో వచ్చిన గొప్ప పన్ను సంస్కరణల్లో ఒకటిగా నిలబడుతుంది. గత బడ్జెట్లో ప్రవేశపెట్టిన 12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు కూడా మధ్యతరగతి వేతన జీవులకు ఒక వరం లాంటిదనీఈ పన్ను సంస్కరణల వల్ల వచ్చే 5-6 నెలలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాల్లో కొంత కోత పడినా ఆ మొత్తం ప్రజలకు ఆదా అయి ఇతర అవసరాల కోసం వెచ్చించే అవకాశం ఉంటుందనీ ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం తద్వారా దేశంలో తయారీ రంగాన్ని , వ్యవసాయ రంగాన్ని, నిర్మాణ రంగాలను బలపరిచే లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ పన్ను సంస్కరణలు దేశ ఆర్థిక వృద్ధికి దోహద పడతాయనడంలో సందేహం లేదనీ ఈ విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోడీ గారికి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గారికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గజనాల రవీందర్ మార్తా అశోక్ పెరుమాండ్ల రాజు అనుప మహేష్ చింతల రాజేందర్ కేంసారపుప్రభాకర్ తీగల వంశీ సేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బినామీలకు కట్టబెట్టేందుకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ

పేదలకు వైద్య విద్యను దూరం చేసేందుకు చంద్రబాబు కుట్ర

వైఎస్ఆర్ తెచ్చిన ఆరోగ్యశ్రీ దేశానికే రోల్‌మోడల్

వైఎస్ జగన్ హయాంలోనే రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

3257 వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స అందించాం

ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ పరిధిలోకి వెళ్తే పేద ప్రజలకు తీవ్ర నష్టం

కేబినెట్ నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలి

లేనిపక్షంలో ప్రజాసంఘాలు, ఇతర పక్షాలతో ప్రజా ఉద్యమం చేస్తాం

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ




**అనంతపురం సెప్టెంబర్5(పీసీడబ్ల్యూన్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తన బినామీలు, అనుచరులకు కట్టబెట్టేందుకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకుంటోందన్నారు. "పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారు. ఆ తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. మధ్య తరగతి కుటుంబాలు ఇప్పటి వరకు రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్లి వైద్య విద్య అభ్యసించే పరిస్థితి ఉండేవి. ఇలాంటి తరుణంలో వైద్య విద్యకు పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల ఏర్పాటుకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. వైసీపీ హయాంలోనే విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీ పట్నం, నంద్యాల కళాశాలలు ప్రారంభించి 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తెచ్చారు. తాజాగా కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడానికి కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం. దీన్ని వ్యతిరేకిస్తున్నాం. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తారు. తన కేబినెట్‌లో ఉన్న మంత్రి నారాయణ, విద్యా సంస్థలు నడుపుతున్న వారికి మెడికల్ కళాశాలలను ధారాదత్తం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. పులివెందుల మెడికల్ కళాశాలకు మంజూరైన అనుమతులను కూడా ఈ ప్రభుత్వం రద్దు చేసింది. వెంటనే కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలు నిర్వహించాలి. వాస్తవానికి 2019 వరకు రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండి అందులో 2185 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండేవి. వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2550 ఎంబీబీఎస్ సీట్లు సమకూర్చేలా 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుడితే వాటిలో 10 కళాశాలలను ఈ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలో నిర్మాణంలో ఉన్న కళాశాలను కూడా పీపీపీ పేరుతో ప్రైవేట్‌కు అప్పగిస్తోంది. వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకు వైద్యాన్ని చేరువ చేయడం కోసం తెచ్చిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. 2019 వరకు 1059 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందిస్తే వైఎస్ జగన్ సీఎం అయ్యాక 3257 వ్యాధులకు చికిత్సలు అందించారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ అండగా నిలిచింది. గతంలో రూ.3 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తే జగన్ హయాంలో దాన్ని రూ.5 లక్షల ఆదాయం ఉన్న వారికి కూడా అందజేశారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ కూడా రూ.25 లక్షల వరకు అందజేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కిందకు తీసుకొస్తే పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాలను మార్చుకోకపోతే ప్రజా సంఘాలు, ఇతర పార్టీలతో కలిసి ఉద్యమిస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు.

# మహమ్మద్ ప్రవక్త సూచనలు ప్రపంచానికే దిశా నిర్దేశం



## ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలన్నదే ప్రవక్త ఆదేశం

### జామియా మసీద్ పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి

**జమ్మలమడుగు సెప్టెంబర్5(పీసీడబ్ల్యూన్యూస్):** మహమ్మద్ ప్రవక్త ఆయన జీవిత కాలంలో చేసిన సూచనలు, మార్గ దర్శకాలు ప్రపంచానికే దిశా నిర్దేశంగా ఉన్నాయని జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచంలోని ముస్లింలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో మీలాదున్నబీ పండుగ నిర్వహించు కుంటున్నారని తెలిపారు. ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణంలోని జామియా మసీదు నుంచి గురువులు సయ్యద్ షా నూరుల్లా భాషా ఖాద్రి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, అర్బన్ సీఐ నరేష్ బాబు, పీఠాధిపతితో పాటు గడ్డా మసీదు ముస్లిం సోదరులు మరియు పట్టణంలోని మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది ముస్లిం సోదరులు చిన్నారులు అందరూ కలిసి ప్రవక్త పై నినాదాలు చేస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ముందుగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా శాంతి కపోతాలను ఎగురవేసి ప్రవక్తపై నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ జామియా మసీదు నుంచి మెయిన్ బజార్, కూరగాయల మార్కెట్ వీధి, పాత బస్టాండ్ లోని గాంధీ కూడలి వరకు అక్కడి నుంచి ఎంపీడీవో ఆఫీసు రోడ్డు ద్వారా సాయిరాం థియేటర్ వీధికి చేరుకున్నారు అక్కడ గురువులు సయ్యద్ షా నూరుల్లా భాష ఖాద్రి మహమ్మద్ ప్రవక్త 1500 వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవిత కాలంలో చేసిన మహిమలు మరియు మంచి సూక్తులు ప్రజలకు వివరించారు. అలాగే ఆయన సూచనల మేరకు ప్రపంచంలోని ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ 5 పూట్ల నమాజు చేయడం, రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటించడం, తమ తోటి వారు చుట్టుపక్కల వారు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే అటువంటి వారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించి ప్రతి ఒక్కరి తో సోదర భావంతో మెలగాలని సూచించారన్నారు.పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త తన జీవిత కాలంలో ఎంతోమందిదుర్మార్గులను సైతం తన మహిమల ద్వారా సన్మార్గంలో నడిచేలా మార్చారని ప్రతి ఒక్కరికి మంచి చేయాలని బోధనలు చేస్తూ ప్రతి మానవుడు ఇతరుల పట్ల ఎలాంటి గొడవలు లేకుండా సఖ్యత భావంతో మెలగాలని ప్రతి ఒక్కరిని తమ తోబుట్టువుల లాగా భావించి ఆదుకోవాలని సూచించారన్నారు. అనంతరం శాంతియుత ర్యాలీ పలగాడి సెంటర్ మీదుగా గూడు మస్తాన్ వలి దర్గా వద్దకు చేరుకుంది. దర్గా ఆవరణంలో మహమ్మద్ ప్రవక్త తన జీవిత కాలంలో చూపించిన మహిమలు, ప్రపంచ మానవాళికి అందించిన సూచనలపై ప్రసంగించారు. అనంతరం ఈ శాంతియుత ర్యాలీ తిరిగి జామియా మసీదు వద్దకు చేరుకుంది. ర్యాలీ ప్రారంభానికి ముందు జామియా మసీదు వద్ద మహ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకుని భక్తులందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, పాల్గొన్నారు